

సారంగాపూర్ : మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు



నిర్మల్అర్బన్ : వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



లక్ష్మణచాంద : యాదవ సంఘ సభ్యులతో బీఆర్ఎస్ నాయకులు

# పని చేసేటోళ్లకే ఓట్లు వేయండి

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- సోన్‌లో ఎన్నికల ప్రచారం
- సారంగాపూర్‌లో భారీ చేరికలు



సోన్ : కొండాపూర్‌లో మంత్రి ప్రచారానికి పెద్ద సంఖ్యలో హాజరైన జనం

సోన్, నవంబర్ 16 : పని చేసేటోళ్లకే ప్రజలు ఓట్లు వేయాలని నిర్మల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రి నిర్మల్ మండలం కొండాపూర్, రత్నాపూర్‌కాండ్లీ, అక్కాపూర్, ముఠాపూర్, న్యూపోచంపాడ్, భాగ్య నగర్, నీలాయిపేట్, మేడిపెల్లి, అనంతపేట్, ఎల్లారెడ్డిపేట్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో ఐకేరెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాక ముందు ఎన్నో కష్టాలుండేవని పేర్కొన్నారు. ప్రస్తుతం 24 గంటల కరెంటు రావడంతో తెలంగాణ వెలుగులు నింపుతున్నదని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అక్కడ రైతులకు 5 గంటల కరెంటు ఇస్తున్నారని, బీజేపీ పాలిత మహారాష్ట్రలోని ఆరు గంటల కరెంటు, పింఛన్లు రూ. 600 ఇస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో రూ. 2,016 నుంచి రానున్న రోజుల్లో రూ. 5వేలకు పెంచుతామని పేర్కొన్నారు. ఎవరైతే అన్నం పెడుతారో వారిని గుర్తించుకొని ప్రజలు ఆదరించాలన్నారు. మహేశ్వర్‌రెడ్డిది నేరడిగొండ మండలమని ఇక్కడ సవతితల్లి ప్రేమ ఉంటదని, తాను నిర్మల్ మండలం ఎల్లపెల్లి వాసినని అని పేర్కొన్నారు. ఊరోడు ఊరోడు ఆదుకుంటాడని, పొరుగురోడు మనకు అక్కరకు రాడని ఆయన తెలిపారు. అభ్యర్థి ఎవరు మంచోరో లేదో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి వీ సత్యనారాయణ గౌడ్, నిర్మల్ ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సూరపు సాయన్న, భూమేశ్, భూమయ్య, నవాత్ గంగాధర్, సుజాత పోశెట్టి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మామడ : పొన్కల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ చిక్కాల హరీశ్‌కుమార్, నాయకులు

### బీఆర్ఎస్ వెంటే ప్రజలంతా

సారంగాపూర్, నవంబర్ 16 : పని చేసే నాయకుడు, బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటా ప్రజలంతా ఎప్పటికీ ఉంటారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖల మాత్యులు, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల కార్యకర్తలు సుమారు 500 మంది మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి పార్టీ కండువ కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిర్మల్ నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని మండిపడ్డారు. నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరొక్కసారి కారు గుర్తుపై ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందులో రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ నల్లావెంకట్ రాంరెడ్డి, బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్, ఎంపీపీ అట్ల మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల మురళీధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కొత్తపెల్లి మాధవరావు, డీసీసీబీ డైరెక్టర్ అయిరా నారాయణరెడ్డి, ఆలూర్ సొసైటీ చైర్మన్ మాణిక్‌రెడ్డి, సర్పంచ్ రాజారెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగుల రాంరెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



సోన్ : మాట్లాడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

### మరోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలి

నిర్మల్ అర్బన్, నవంబర్ 16 : మరోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని, నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నిర్మల్‌లోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని నిర్మల్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వెంకటాపూర్ వార్డు కౌన్సిలర్ పురడి శ్రీకాంత్, వార్డు అధ్యక్షుడు సురేశ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కే మద్దతు..

లక్ష్మణచాంద, నవంబర్ 16 : మండలంలోని నర్సాపూర్(డబ్ల్యూ) గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. నర్సాపూర్(డబ్ల్యూ) గ్రామంలో నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంచాల శ్రీనివాస్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యాదవులంతా బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలుస్తామని ప్రకటించారు. యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ యాదవ్, నాయకులు రాజు యాదవ్, రాజేశ్వర్ యాదవ్, బర్కం రాజు యాదవ్, రాజమల్లు, సభ్యులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఆదరించండి..

మామడ, నవంబర్ 16 : సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం ఇవ్వాలని డీసీసీబీ డైరెక్టర్ చిక్యాల హరీశ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పొన్కల్ గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలన్నారు. రైతు బంధు సమితి మండల కన్వీనర్ గంగారెడ్డి, మంత్రి సోదరుడు దేవేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ నరేశ్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, ఎన్ గంగారెడ్డి, ముత్యం రెడ్డి, ఇప్ప గంగారెడ్డి, రాజేశ్వర్, లింగారెడ్డి ఉన్నారు.

## బీఆర్ఎస్‌కు మద్దతు ఎంఐఎం ఆధ్వర్యంలో ర్యాలీ



కారు గుర్తుకు ఓటు వేయాలని సూచిస్తున్న ఎంఐఎం నాయకులు

భైంసా, నవంబర్ 16 : ఎంఐఎం ఆధ్వ ర్యంలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ గురువారం భైంసాలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఫయజుల్లాఖాన్, కౌన్సిలర్లు బాబా, రాహుల్, నాయకులు మాజీద్, ఇర్ఫాన్, నజీర్, ఇబ్రహీం, అబీబ్ పాల్గొన్నారు.

## లైంగిక దాడి కేసులో నిందితుడికి జీవితఖైదు

- పదేళ్ల బాలికపై అకృత్యం..
- వివరాలు వెల్లడించిన ఎస్పీ

సోన్, నవంబర్ 16 : చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. సోన్‌కు చెందిన తోకల ప్రవీణ్ అదే గ్రామానికి చెందిన ఓ పదేళ్ల బాలికపై లైంగికదాడి చేసిన ఘటనపై అతడికి జిల్లా కోర్టు జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 2,500 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను ఎస్పీ వెల్లడించారు. 2018 జూన్ 16న తోకల ప్రవీణ్ తన మేనకోడలు స్నేహితురాలైన బాలికపై మాయమాటలు చెప్పి లైంగికదాడికి పాల్పడ్డాడు. సమాచారం బయటకు పొక్కుతోందనే ఉద్దేశంతో సదరు బాలికను గొంతునులిమి చంపివేశాడు. పాప ఇంటికి తిరిగి రాకపోవడంతో ప్రవీణ్‌పై అనుమానంతో బాలిక తండ్రి సోన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పటి సోన్ ఎస్ఐ ప్రేమ్‌దీప్ కేసు నమోదు చేసి విచారణ జరపారు. నిందితుడిని అప్పటి సోన్ సీఐ రమేశ్‌బాబు, నిర్మల్ డీఎస్పీ ఉపేందర్ రెడ్డికి అప్పగించారు. అనంతరం విచారణ నివేదికను కోర్టులో దాఖలు చేయగా నిర్మల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ కరణ్‌కుమార్ కేసు పూర్వాపరాలను పరిశీలించి తోకల ప్రవీణ్‌కుమార్‌కు జీవితకాల కఠిన కారగార శిక్షతోపాటు రూ. 2,500 జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెల్లడించారు. ఈ కేసు విచారణలో సహకరించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై రామారావు, వై విశ్వేష్‌రెడ్డి, ప్రస్తుత సోన్ సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ సంతోషం రవీందర్, కోర్టు సమన్వయాధికారి సక్రియనాయక్‌ను అభినందించారు.

## బాధిత కుటుంబానికి సాయం

లక్ష్మణచాంద, నవంబర్ 16 : మునిపెల్లి గ్రామానికి చెందిన దూదేకుల షేక్ అహ్మద్ (64) బుధవారం నిర్మల్‌లో నిర్వహించిన రేవంత్ సభకు వెళ్లి గుండెపోటుతో మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి గురువారం బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ. 20 వేలు సాయం అంద జేశారు. నిర్మల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురాల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ద్వితీయ స్థానం

సారంగాపూర్, నవంబర్ 16 : జామ్ బాలికల గురుకుల విద్యార్థిని మీరా దరువు పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారు. ఇటీవల నిర్మల్‌లోని ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో జరిగిన కళా ఉత్సవ్ కార్యక్రమంలో జామ్ గురుకులంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మీరా పాల్గొన్నది.